విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
శనివారం 23 మే 2026

# తల నేలకు కూలుస్తాం... తప్పా.. పాపంపేట లో ఒక ఇల్లు కూనివ్వం

- రాప్తాడులో తెదేపా అరాచకాల ను దీటుగా ఎదుర్కొంటాం
- భూకబ్జాలు, ఇసుక దోపిడీ, అక్రమ వసూళ్ళు
- పాపంపేటలో భూముల్లో పేదలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం
- దళిత బాలిక అత్యాచారం నుంచి భూ వివాదాల దాకా ప్రభుత్వ వైఫల్యాలే
- జిల్లాలో ఎక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నిస్తూనే ఉంటా ఖబడ్దార్
- గన్‌మెన్లు లేకపోయినా నా ప్రజలే నాకు రక్షణగా ఉంటారు



రాప్తాడు మే 22 (అనంత ప్రభ)

అనంతపురం లోని వైఎస్సార్‌సిపి కార్యాలయంలో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాట్లాడారు. జిల్లాలో గత రెండేళ్లుగా జరుగుతున్న తెదేపా అవినీతి అక్రమలను దౌర్జన్యాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ దీటుగా ఎదుర్కొంటు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతూ ప్రజల చైతన్యవంతులను చేయడమే నా పని అయితే రాప్తాడు నియోజకవర్గం ఒక మాజీ ఎమ్మెల్యేగా పార్టీ సమన్వయకర్తగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండ కట్టడమే నా కర్తవ్యమని అయితే రాప్తాడులో తెదేపా సాగిస్తున్న అవినీతి కార్యక్రమాలను దౌర్జన్యాలను ప్రశ్నిస్తే ప్రశ్నించిన వారిపైనే దండయాత్ర, తిరుగుబాటు చేయడం తెదేపా పనిగా పెట్టుకుందని వారి అక్రమాలకు నిదర్శనమే నేడు రాప్తాడులో కక్షపూరిత రాజకీయాలు, దౌర్జన్యాలు, కబ్జాలు తీవ్ర పరిణామాలతో ప్రజలు విసగారి పోతున్నారని....మీరు చేస్తున్న దౌర్జన్యాల దందాలు ప్రజల స్పష్టంగా గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఒక మాజీ ఎమ్మెల్యే కు ఉన్నటువంటి భద్రతను ప్రభుత్వ మంత్రి మౌఖిక ఆదేశాలతోనే తనకు గన్‌మెన్లను రాత్రికి రాత్రే తొలిగించారని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆరోపించారు.

మాజీ ఎమ్మెల్యే గన్ మ్యాన్లు తొలగింపు

జిల్లా కేంద్రంలో ఉంటూ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చేస్తున్న దుర్మార్గాలను ఎండగడుతూ ప్రజలను రెచ్చగొడుతున్నాడంటూ ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి నారా లోకేష్‌కు నివేదిక ఇచ్చారు. ఈ క్రమంలో ఇలాంటి వ్యక్తిని అనంతపురం పరిసర ప్రాంతాల్లో తిరగనీయకుండా కట్టడి చేయాలనే నిర్ణయం తీసుకున్నారు. నారా లోకేష్ మౌఖిక ఆదేశాలతో ఎస్పీ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి అంగరక్షకులను తొలిగించారు.

తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేసిన పాపం ఏంటంటే

జిల్లాలో రెండేళ్లుగా జరుగుతున్న తెదేపా దుర్మార్గాలు, దారుణాలు, దౌర్జన్యాలపై ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తూ బాధితుల పక్షాన నిలబడడంతో ప్రభుత్వానికి కంటకప్రాయంగా మారారు.

జిల్లా తెదేపా బృందం ఆశయాలను సమర్పిస్తారా..?

జిల్లాల క్షేత్రస్థాయిలో జరుగుతున్న లోపాలను లోపాలను సరిదిద్దుకుంటూ ప్రజల మన్ననలు పొందండి. మీ చుట్టూ ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు మీకు భజన చేస్తారు, జిల్లాలో జరుగుతున్న అన్యాయాలు, అరాచకాలను మీకు చెప్పరు. ఎందుకంటే వారు మీవద్ద పదవులు, తృణమో ఫణమో ఆశిస్తారు. కానీ ప్రతిపక్ష పార్టీగా వైఎస్సార్‌సీపీకి బాధ్యత ఉంటుంది.

ప్రజల అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం

ప్రభుత్వం మంచి చేయకపోగా ప్రభుత్వంలోని అధికారులు, ప్రజాప్రతినిధుల వల్ల రాప్తాడు నియోజకవర్గం, అనంతపురం రూరల్ పరిధిలోని ప్రజలు ఏవిధంగా నష్టపోతున్నారో గమనిస్తూ వాటిపై గళం విప్పుతాం. అవసరమైతే రోడ్డు ఎక్కుతాం. రాప్తాడు నియోజకవర్గం పరిధిలోనే ఇన్ని అరాచకాలు ఎందుకు జరుగుతున్నాయో నారా లోకేష్ గమనించాలి.

కురుబ లింగమయ్య హత్యలో తప్పించుకున్న ముద్దాయిలు

కురుబ లింగమయ్య హత్య చేసింది పరిటాల సునీత తమ్ముడు కాదా? ముద్దాయిలు వారి కుటుంబ సభ్యులే కదా? ఈ కేసులో చాలామంది ముద్దాయిలను తప్పించారు. బాధిత కుటుంబానికి అన్యాయం జరగడంతో వారి పక్షానే పోరాడుతాం

దళిత మైనర్ బాలికపై హత్యాచారం

పరిటాల సునీత స్వగ్రామం పక్కన ఏడుగుర్రాలపల్లిలో దళిత మైనరు బాలికపై 14 మంది నెలల తరబడి అత్యాచారం చేశారు. ఈ ఘటనను 'సాక్షి' వెలుగులోకి తేవడంతో గట్టిగా ప్రశ్నించాం. ఫలితంగా ఎస్పీ చర్యలు తీసుకుని బాధ్యులందరినీ జైలుకు పంపారు.

తప్పులు చేసిన వారిపై చర్యలు ఎక్కడ

రాప్తాడులో ఓ భూ వివాదానికి సంబంధించి పరిటాల సునీత అనుచరులు నారాయణరెడ్డి, ముత్యాలమ్మ దంపతులను వారి పొలంలోనే హత్య చేశారు. బాధిత కుటుంబం తరుపున నేను మాట్లాడా. మీతప్పులను గమనించుకుని ఇలాంటి తప్పులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి.

హంద్రీనీవా లైనింగ్ పనులతో అడుగంటిన భూగర్భ జలాలు

మీ కుప్పంకు నీళ్లు తీసుకెళ్లడానికి హంద్రీనీవా కాలువకు లైనింగ్ వేస్తే హిందూపురం పార్లమెంట్ పరిధిలో దాదాపు 2 లక్షల ఎకరాల్లో భూగర్భ జలాలు పడిపోయాయి. 40 వేల బోర్లు ఎండిపోయాయి. రైతుల పక్షాన గొంతు ఎత్తడం నా ధర్మం. ఆ తప్పును ఏవిధంగా సరిదిద్దుకోవాలో అడగండి చెబుతాం. ఆ ప్రయత్నం చేయండి.

రెండేళ్ల గా పేరూరు డ్యామ్ కింద ఎండిపోయిన బోర్లు

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో పేరూరు డ్యాంకు మూడేళ్లు నీళ్లు తీసుకొచ్చాం. డ్యాంలో నీళ్లులేక అప్పటిదాకా ఎండిపోయిన 10 వేల బోర్లు రీచార్జ్ అయ్యాయి. సాగు పెరిగింది. రైతులు సంతోషంగా మూడేళ్లు వ్యవసాయం చేసుకున్నారు. మీరొచ్చిన తర్వాత మీ ఎమ్మెల్యే కనీసం పట్టించుకోలేదు. ఫలితంగా డ్యాం దిగువున 10 వేల బోర్లు ఎండిపోయాయి. ఇక్కడ కూడా రైతుల పక్షాన నిలబడి ప్రశ్నించా. మీ ఎమ్మెల్యే కు ప్రజల గోడు వినిపించదు. ఆమె కుమారులు, సోదరులు ఊళ్లుఊళ్లు పంచుకుని దోచుకుంటున్నారు.

యదేచ్ఛగా ఇసుక మట్టి మాఫియా

రెండేళ్లలో రాత్రికి రాత్రే టిప్పర్లు పెట్టి విలువైన ఇసుకను దోపిడీ చేశారు. ఉపాధి కూలీల నుంచి వారానికి 300 వసూలు చేస్తున్నారంటే సిగ్గు అనిపించడం లేదా? మావద్ద సుమారు లక్ష మంది ఉపాధి కూలీలున్నారు. ఈ లెక్కన వారి నుంచి వారానికి 3 కోట్లు వసూళ్లు చేస్తున్నారు. ఈ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్తోంది. దీనిపై ప్రశ్నించాం.

టమోటా మండిలో అక్రమ టాక్స్

టమోటా మండీలో రైతులు ప్రతి వాహనానికి 2 వేలు ట్యాక్స్ చెల్లించాలి. లేదంటే బెదిరింపులే.. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మార్కెట్‌లో ధర ఉన్నా లేకున్నా ఇక్కడికి తీసుకొస్తే వాహనానికి 2 వేలు వసూలు చేస్తారా? ఎవరబ్బ సొమ్ము ఇది. దీనిపై రైతుల పక్షాన ప్రశ్నించకూడదా?

గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

బయట రాష్ట్రాల నుంచి చీప్ లిక్కరు తీసుకొచ్చి అమ్మకాలు చేస్తుండడంతో అబ్కారీ ఆదాయం తగ్గింది. విచ్చలవిడీ అమ్మకాలు పెరిగాయి కానీ ఆదాయం మాత్రం తగ్గింది. అక్రమ మద్యంతో ప్రజల ఆరోగ్యాలు చెడిపోయాయి. ఒక్క ఆత్మకూరు మండలంలోనే 5--6 మంది చనిపోయారనే ప్రచారం ఉంది. దీనిపై ప్రశ్నించాం.

పెట్రోల్ డీజిల్ పెంపుతో ప్రజలపై అదనపు భారం

పెట్రో, డీజిల్‌పై ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా 35 శాతం వ్యాట్ వసూలు చేస్తూ లీటరపై అదనంగా 4 రూపాయలు రోడ్‌సెస్ వసూలు చేస్తున్నారు. ఇదికాకుండా కర్నాటక రాష్ట్రం నుంచి అక్రమంగా తెచ్చుకుని అమ్మకాలు చేస్తున్నారు.

పేదల రేషన్ పక్కదారిపై ఆడియో వైరల్

పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం 25 ఏళ్లుగా అమ్ముకుంటున్నారు. సివిల్ సప్లయ్ రవాణా కూడా పరిటాల కుటుంబానికి చెందిన వారే 25 ఏళ్లుగా చేస్తున్నారు. ప్రభుత్వం బియ్యం అక్రమరవాణా విషయంలో అనంతపురం, రాప్తాడు ఎమ్మెల్యే మధ్య వివాదం కూడా తలెత్తింది. ఇందుకు సంబంధించి ఆడియో వైరల్ అయింది. దీనిపై ప్రశ్నించాం.

జోరుగా అక్రమ రిజిస్ట్రేషన్లు

6లో

## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత



కూడేరు, మే22 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోనే కరుట్లపల్లి గ్రామంలో ఆర్డిటి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో "కిషోరి వికాసం" కార్యక్రమాన్న నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ గౌరవ సభ్యులు డాక్టర్ శ్రీనివాసమూర్తి , పద్మలత, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శశికళ మరియు ఉరవకొండ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సంవత్సరం వేసవి సెలవుల సందర్భంగా గ్రామాలలో 11 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలబాలికల కోసం "కిషోరి వికాసం" కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మే 1వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజుల్లో ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం బాలలు తమ జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడం, అలాగే జీవితంలో ఎదురయ్యే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే విధానాలను నేర్చుకోవడం అని వివరించారు. శుక్రవారం రోజు నిర్వహించిన సెషన్‌లో "ఆర్థిక నిర్వహణ" అనే అంశంపై పిల్లలకు అవగాహన కల్పించారు. చిన్న వయస్సు నుంచే పొదుపు అలవాటు చేసుకోవాలని, అలా చేయడం ద్వారా బాధ్యత పెరిగి భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవడం సులభమవుతుందని తెలిపారు. ఈ వయస్సులో అవసరాలు మరియు ఖర్చుల విషయంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు.

అలాగే, పిల్లలకు ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు ప్రత్యేకంగా పనిచేస్తున్న చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ హెల్ప్‌లైన్ 100 లేదా ఉమెన్ హెల్ప్‌లైన్ 181 నంబర్లకు సమాచారం అందిస్తే తక్షణ సహాయం లభిస్తుందని తెలిపారు.

భారత ప్రభుత్వం పిల్లల కోసం ప్రత్యేకంగా పలు చట్టాలను రూపొందించిందని, అందులో లైంగిక వేధింపుల నుండి బాలలకు రక్షణ చట్టం (పోక్సో యాక్ట్ ), బాల్య వివాహ నిరోధక చట్టం, బాలల న్యాయ చట్టం వంటి చట్టాలు బాలల రక్షణ కోసం అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. పిల్లల రక్షణ మరియు సంక్షేమం కోసం ఆర్డిటి చేస్తున్న కృషిని వారు అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డిటి సమన్వయకర్తలు ఆదినారాయణ, నల్లపరెడ్డి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి మంజునాథ్, జిల్లా చైల్డ్ హెల్ప్‌లైన్ సమన్వయకర్త కృష్ణమాచారి, ఐసిపిఎస్ సిబ్బంది చంద్రకళ, వెంకటేశ్వరి, రెడ్స్ అనిత, ఐసీడిఎస్ సురేఖ మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## పరిగి మండలంలో ఇష్టానుసారంగా మట్టి తవ్వకాల్ని చేపడుతున్న మంత్రి సవిత అనుచరులు..



పెనుకొండ, మే 22 (అనంత ప్రభ)

పెనుకొండ నియోజకవర్గం, పరిగి మండలం పరిగి మేజర్ పంచాయతీ పెద్ద చెరువు నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అక్రమ తవ్వకాలు చేపట్టిన గోరంట్ల పెద్దచెరువును పర్యవేక్షించిన మాజీమంత్రి,శ్రీసత్యసాయిజిల్లా=జిల్లాఅధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీచరణ్ గారు..

ఈ కార్యక్రమంలో భాగంగా ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ...

పెనుకొండ నియోజకవర్గం లో మంత్రి సవిత బరితెగింపు.. అడ్డు అదుపు లేకుండా అవినీతి అక్రమాలు చేస్తుందన్నారు..

పరిగి పెద్ద చెరువులో తెలుగుదేశం పార్టీ సంబంధించిన రైతులకు మాత్రమే మట్టి తోలుకోవాలని మంత్రి హుకుం జారీ చేశారు..

ఇతర పార్టీల వారు మట్టి కోసం వెళ్లగా కేసులు బనాయిస్తామంటూ అధికారులు బెదిరించడం ఎంతవరకు సమంజసం అన్నారు,ఆధారాలతో సహా రైతులు, ప్రజలు విజ్ఞప్తి చేస్తున్న, పట్టించుకోని అధికారులు, రేపటి రోజున అవస్థల పాలవ్వక తప్పదు..

పెనుకొండ నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలపై మంత్రి సవితతో పాటు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న వారిని అధికారులు వెంటనేచర్యలు తీసుకోవాలన్నారు,అధికారులు చర్యలు తీసుకొని యడల, రాబోయే రోజుల్లో రైతులతో కలిసి కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తామని అధికారుల తీరుపై తీవ్రంగా మండిపడ్డ ఉషాశ్రీ చరణ్ గారు.. కార్యక్రమంలో పరిగి గ్రామ ప్రజలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం ప్రజలకు ₹46.14 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



ధర్మవరం, మే 22 (అనంత ప్రభ)

ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం వారి పక్కనే ఉండాలి అనే భావనతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం ఎంతటి ప్రాధాన్యత ఇస్తోందో మరోసారి స్పష్టమైంది. అనారోగ్యంతో ఆర్థికంగా కుంగిపోయిన కుటుంబాలకు భరోసా కల్పిస్తూ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్, శుక్రవారం ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ధర్మవరం నియోజకవర్గానికి చెందిన మొత్తం 70 మంది లబ్ధిదారులకు రూ.46,14,337/- లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ... ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలకు నిరంతరం నిధులు తీసుకువస్తూనే, ధర్మవరం నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను తరచూ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇటీవల పది రోజుల క్రితమే దాదాపు రూ.30 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశామని, మళ్లీ ఇప్పుడు 70 మందికి రూ.46 లక్షలకు పైగా విలువైన చెక్కులను అందించడం ఆనందంగా ఉందన్నారు. ఇంకా వచ్చే జూన్ 12 నాటికి తమ ప్రభుత్వానికి రెండేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో, ఈ రెండు సంవత్సరాల కాలంలో ధర్మవరం నియోజకవర్గంలో మొత్తం 913 మంది లబ్ధిదారులకు రూ.9 కోట్ల 65 లక్షల ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి , ఎల్‌ఓసీల ద్వారా అందజేశామని మంత్రి వెల్లడించారు. ప్రమాదాలు, ఇతర అనారోగ్య సమస్యలు, దీర్ఘకాలిక వ్యాధులు లేదా కుటుంబాల్లో ఎవరైనా ఆసుపత్రుల్లో చికిత్స పొందిన సందర్భాల్లో వచ్చిన భారీ వైద్య ఖర్చులను తగ్గించేందుకు ప్రభుత్వం ఈ సహాయాన్ని అందిస్తోందన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఆరోగ్య వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రజలకు నాణ్యమైన మరియు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఒకవైపు వైద్య సేవలను బలోపేతం చేస్తూనే, మరోవైపు రోజురోజుకీ ఖరీదుగా మారుతున్న వైద్య చికిత్సల కారణంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు అండగా నిలవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వందల కోట్ల రూపాయలను ప్రజలకు అందిస్తున్నామని పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గంలోనే రూ.9 కోట్ల 65 లక్షల ఆర్థిక సహాయం అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించిన మంత్రి, ప్రజల సమస్యల పరిష్కారంలో వేగంగా స్పందించే విధానాన్నే ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. అనంతరం చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, సరైన సమయంలో ప్రభుత్వం అందించిన సహాయం తమ కుటుంబాలకు పెద్ద అండగా నిలిచిందని తెలిపారు. కొంతమంది లబ్ధిదారులు భావోద్వేగానికి గురవుతూ, చికిత్స కోసం మార్గం కనిపించని సమయంలో ప్రభుత్వం చేయూతనివ్వడం మాకు కొత్త జీవితం ఇచ్చినట్టైంది అని పేర్కొన్నారు

## తెలుగు సాహిత్యంలో జి. యమున రాణికి డాక్టరేట్



పుట్టపర్తి, మే22 (అనంత ప్రభ)

శ్రీ సత్యసాయి జిల్లా ఉన్నత విద్యాసంస్థ తెలుగు సాహిత్య విభాగంలో పరిశోధన నిర్వహించిన జి. యమున రాణికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టాను ప్రదానం చేసినట్లు విశ్వవిద్యాలయ అధికారులు శుక్రవారం వెల్లడించారు. "మల్లాది వెంకటకృష్ణమూర్తి తొలి దశకం సాంఘిక నవలలు -- పాత్ర చిత్రణ" అనే అంశంపై ఆచార్య మాడిగుల ప్రఫుల్ల పర్యవేక్షణలో, డాక్టర్ మల్లా పెంచల ప్రసాద్ సహకారంతో ఆమె సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని విశ్వవిద్యాలయం ఆమోదించింది. మల్లాది వెంకటకృష్ణమూర్తి రచనలలో మధ్యతరగతి జీవనం, కుటుంబ సంబంధాలు, మహిళా పాత్రల భావ ప్రపంచం, సామాజిక మార్పుల ప్రతిబింబం వంటి అంశాలను యమున రాణి తన పరిశోధనలో విశ్లేషించారు. పాత్రల నిర్మాణం, కథన శైలి, సామాజిక స్పృహను శాస్త్రీయ దృక్పథంతో అధ్యయనం చేసినట్లు అధ్యాపకులు తెలిపారు.

డాక్టర్ జి. యమున రాణి గత ఏడు సంవత్సరాలుగా శ్రీ సత్యసాయి ఉన్నత విద్యాసంస్థలో సహాయ ఆచార్యురాలిగా సేవలందిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధనా పత్రాలు సమర్పించడంతో పాటు కవితలు, వ్యాసాలు, పుస్తకాలు రచించారు. సాహిత్య, సామాజిక రంగాల్లో ఆమె చేస్తున్న సేవలను విశ్వవిద్యాలయ అధికారులు అభినందించారు.

ఈ నెల 15న వైవా పరీక్ష నిర్వహించగా, 16న విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, సాహితీవేత్తలు జి. యమున రాణికి అభినందనలు తెలిపారు.

AP 4PG 23- 5- 2026 SATURDAYqxp_Layout 1 22-05-2026 09:19 PM Page 2



## ఫ్రైడే డ్రైడే సందర్భంగా డెంగ్యూ, మలేరియాపై అవగాహన



యాడికి, మే 22 (అనంత ప్రభ)

జిల్లా మలేరియా అధికారి డి ఓబులు ఆదేశాల మేరకు ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పురస్కరించుకుని యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పరమేష్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో కోనుప్పలపాడు గ్రామంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు గ్రామ ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ఫ్రైడే డ్రైడే నిర్వహణ ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించి ప్రజలకు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలపై అవగాహన కల్పించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, జ్వర లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త ఎస్తేర్ రాణి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై పడిన చెట్లు ముళ్ళకంపలను తొలగించిన పోలీసులు



యాడికి, మే 22 (అనంత ప్రభ)

యాడికి మండలంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షం, ఈదురు గాలుల ప్రభావంతో వేములపాడు, యాడికి రహదారిపై చెట్లు, ముళ్లకంపలు విరిగిపడ్డాయి. తాడిపత్రి నుంచి యాడికి వస్తున్న సమయంలో పరిస్థితిని గమనించిన యాడికి సీఐ శ్రీనివాసులు వెంటనే స్పందించారు. తన సిబ్బందితో కలిసి అర్ధరాత్రి సమయంలోనే రహదారిపై పడిన చెట్లు, ముళ్లకంపలను తొలగించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని వర్షం, చీకటి మధ్యన కూడా సేవలు అందించిన యాడికి సీఐ శ్రీనివాసులు మరియు వారి సిబ్బందిని స్థానికులు అభినందించారు

## విస్తృతంగా వాహనాల తనిఖీలు




పుట్టపర్తి, మే 22 (అనంత ప్రభ)

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు మరియు ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలీసులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, వేగంగా డ్రైవింగ్ చేయడం, మొబైల్ ఫోన్ ఉపయోగించడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు.

అలాగే, రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజలు పోలీసులకు సహకరించి రోడ్డు భద్రతకు తోడ్పడాలని పోలీసు అధికారులు కోరారు.

## విలువలు మరిచితే కుటుంబాల్లో విషాదాలే

యాడికి, మే 22 (అనంత ప్రభ)

విజయనగరం జిల్లా డోలపేటలో చోటుచేసుకున్న దారుణ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. స్పందన అనే మహిళను ఆమె స్వంత కుమారుడే హత్య చేయడం సమాజాన్ని కలచివేసింది. ఇంకా 16 ఏళ్లు కూడా నిండని బాలుడు, బుద్ధిగా చదువుకో అని తల్లి మందలించిందనే కారణంతో ఆవేశానికి లోనై కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు సమాచారం. అనంతరం మృతదేహాన్ని ఇంటి పక్కనున్న చెరువులో పడేసిన ఘటన ప్రతి ఒక్కరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ సంఘటనతో కుటుంబ విలువలు, పిల్లల మనస్తత్వం, తల్లిదండ్రుల పర్యవేక్షణపై మళ్లీ చర్చ మొదలైంది. చిన్న చిన్న విషయాలకే కోపానికి లోనై కుటుంబ బంధాలను మరిచిపోతున్న ఘటనలు పెరుగుతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం మొబైల్ ఫోన్ల అధిక వినియోగం, హింసాత్మక కంటెంట్, చెడు స్నేహాలు, కుటుంబ సభ్యుల మధ్య తగ్గుతున్న సంభాషణలు పిల్లల ఆలోచనా విధానంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం చెప్పే మాటలను కూడా కొందరు ఒత్తిడిగా భావిస్తున్నారని పేర్కొంటున్నారు. పిల్లలకు కేవలం చదువు మాత్రమే కాకుండా, నైతిక విలువలు, బాధ్యత, పెద్దల పట్ల గౌరవం, సహనం వంటి అంశాలను చిన్నప్పటి నుంచే అలవాటు చేయాల్సిన అవసరం ఉందని మానసిక నిపుణులు సూచిస్తున్నారు. అలాగే పిల్లలు ఫోన్‌లో ఏమి చూస్తున్నారు, ఎవరితో కలిసిపోతున్నారు, వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పులు వస్తున్నాయనే విషయాలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. కుటుంబాల్లో ప్రేమ, ఆప్యాయత, పరస్పర సంభాషణ, పర్యవేక్షణ తగ్గిపోతే ఇలాంటి విషాదాలు మరిన్ని చోటుచేసుకునే ప్రమాదం ఉందని సామాజిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

## మహిళలు, చిన్నారుల రక్షణపై ఎస్సై ఆంజనేయులు అవగాహన






యాడికి, మే 22 (అనంత ప్రభ)

పెద్దవడుగూరు మండలంలోని రావులుడికి, భీమునిపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్ద పెద్దవడుగూరు ఎస్సై ఆంజనేయులు గురువారం మహిళా కూలీలతో సమావేశమై భద్రతా అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు, చిన్నారుల రక్షణ అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఆధునిక నేరాలు, సాంకేతిక మోసాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. మహిళలు తమ మొబైల్ ఫోన్లలో తప్పనిసరిగా శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ యాప్ రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని వివరించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న స్త్రీ రక్ష పోర్టల్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఎలాంటి ఆపద ఎదురైనా వెంటనే డయల్ 100 లేదా 112కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చని తెలిపారు. చిన్నారుల భద్రత విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని హెచ్చరిస్తూ, ఎక్కడైనా అలాంటి ఘటనలు గమనిస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. పిల్లలను పనులకు కాకుండా పాఠశాలలకు పంపాలని పిలుపునిచ్చారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని సూచించారు. సైబర్ మోసాలపై కూడా కూలీలకు అవగాహన కల్పిస్తూ గుర్తు తెలియని లింకులు ఓపెన్ చేయవద్దని, ఓటీపీ వివరాలు ఎవరికీ చెప్పవద్దని సూచించారు. మోసాలకు గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రావులుడికి సచివాలయ మహిళా పోలీసు రమాదేవి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, భీమునిపల్లి, రావులుడికి గ్రామాలకు చెందిన మహిళా కూలీలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తల నేలకు కులుస్తాం... తప్పా.. పాపంపేట లో ఒక ఇల్లు కూనివ్వం,మాజీ ఎమ్మెల్యే

మొదటి పేజి తరువాయి

అనంతపురం రూరల్ మండలానికి సంబంధించి పాపంపేట ప్రాంతంలో 17 ఎకరాల్లో 50 ఏళ్ల కిందట అనేక కాలనీలు ఏర్పాటయ్యాయి. అలాంటి భూములను మీవాళ్లు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇవికాకుండా 270 ఎకరాల భూములను జీపీఏ చేసుకున్నారు. శోత్రియందారులు ఎప్పుడో భూములను అమ్ముకోవడం, దానం చేయడం జరిగింది. 1980లో అప్పటిదాకా ఎవరైతే సాగు చేసుకుంటున్నారో వారికి నెల్లూరు సెటిల్‌మెంట్ పట్టాలిచ్చారు. ఇప్పుడు అంటే 45 ఏళ్ల తర్వాత ఆ భూములను కబ్జా చేయాలని చూస్తే పట్టించుకునే నాథుడే లేడు. దీనిపై అన్ని పార్టీలు బాధితుల పక్షాన నిలిచి పరిటాల సునీతను ప్రశ్నించాయి. వేంము గట్టిగా మాట్లాడిన తర్వాత ఈ భూములు శోత్రియందారులకు సంబంధం లేదని, నెల్లూరు సెటిల్‌మెంట్ పట్టాలు పొందిన వారికే చెందుతాయని అధికారులు కోర్టుకు నివేదించారు.

పాపంపేట 106--1 సర్వే నంబరులో 14 ఇళ్లను మీ ప్రభుత్వం నేలమట్టం చేసింది. శోత్రియందారుల నుంచి కొనుగోలు చేసి...అనేకమంది చేతులు మారి ఇళ్లు నిర్మించుకున్నారు. వారి జీవిత కాల కష్టాన్ని నేల కూల్చింది మీ ప్రభుత్వం. ఎలాంటి హక్కు లేకపోయినా 50 కోట్ల ఆస్తికి నష్టం కల్గించారు. దీనిపై హైకోర్టును ఆశ్రయించి స్టేటస్‌కో తెచ్చాం. ఇప్పుడు మళ్లీ ఆ భూమిలోకి అక్రమంగా ప్రవేశించాలని చూస్తున్నారు. 'వాడు అక్కడికి వచ్చినోడు ఒకడు చెబుతున్నాడంట. శ్రీరామ్‌కు 60శాతం, ప్రకాష్‌రెడ్డికి 40 శాతం అంతాపోయిందని చెప్పాడంట. అరేయ్..నీయబ్బ జాగీరా మనం పంచుకోవడానికి. 14 మంది జీవితాల్ని దారపోసి కట్టుకున్న ఇళ్లను కూల్చేశాడు. వారికి తిగిరి కట్టించి పరిటాల కుటుంబం క్షమాపణలు చెప్పాలి. అప్పటిదాకా ఒక మాది ఎమ్మెల్యేగా రాప్తాడు సమన్వయకర్తగా పోరాడుతూనే ఉంటారని ప్రకాష్ రెడ్డి అన్నారు.

ఆర్డిటి కి మీరే అన్యాయం చేశారు

ఆర్డీటీకి మీరు అన్యాయం చేశారు. ప్రజా సంఘాలు ఉద్యమించాయి. వేలాదిమంది రోడ్డెక్కారు. మా పార్టీ నేత రంగయ్య పాదయాత్ర చేశారు. మేమంతా మీడియా ముకంగా ప్రశ్నించాం. ఆర్డీటీని కూకటివేళ్లతో పెకలించాలని చూసింది మీ మతతత్వ బీజేపీ పార్టీ. ప్రజలు తిరగబడితే మీరు స్పందించి రెన్యూవల్‌కు మీవంతు చర్యలు తీసుకున్నారు. అదే తరహాలో రాప్తాడులో జరుగుతున్న అన్యాయలపై మీరు స్పందించాలి.

పాపంపేట భూములను జిపిఏ రద్దు పరచండి

పాపంపేట భూములను జీపీఏ చేయించుకున్న వాటిని రద్దుపరిచే బాధ్యత మంత్రిగా మీరు తీసుకోండి 10 వేల కుటుంబాలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నాయి. పాపంపేటలో ఇళ్లన్నీ కూల్చేస్తామని ఎవడో వచ్చి అన్నాడంట. వారి తల నేలకూల్చుతాం తప్ప ఒక్క ఇంటినీ నేలకూలనివ్వం. ప్రజలు నన్ను ఒకసారి ఎన్నుకున్నారనే విశ్వాసంతో వారి సమస్యలపై స్పందిస్తున్నాం. మీకూ ఆ విశ్వాసం ఉంటే పాపంపేట భూముల విషయంలో స్పందించండి. ప్రశ్నించే గొంతు లేనప్పుడు అరాచకం మరింత ప్రభలుతుంది. అది మీకే నష్టం. పూర్తిగా పుట్టి మునిగిపోయేదాకా కళ్లు తెరవకపోతే ప్రజాస్వామ్యంలో తెలుగుదేశం పార్టీ ఉనికిలేకుండా పోతుందనేది గుర్తుపెట్టుకోండి.

నోటీసులు ఇవ్వకుండా గన్ మ్యాన్లను తొలగింపు

నా ప్రాణానికి ముప్పు ఉందని భద్రత అవసరం భావించి నివేదికల ఆధారంగా పదేళ్ల పాటు గన్‌ఎమెన్లను ఇచ్చిన ఎస్పీ కార్యాలయమే ఈరోజు కనీసం నోటీసు ఇవ్వకుండా గన్‌మెన్లను తొలిగించింది. వందలాది కోట్ల విలువైన పాపంపేట భూముల వ్యవహారంలో అడ్డుపడుతున్నాడని భావించే ఎలాగైనా తప్పించి కబ్జా చేయాలని చూస్తున్నారు. కోర్టుకు సెలవులు ఉన్న ఈ పరిస్థితుల్లో గన్‌మెన్లను తొలిగిస్తే బయటకు రాలేడని భావించే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మాకు అనిపిస్తోంది. గన్‌మెన్లు లేకపోయినా నా ప్రజలే నాకు రక్షణగా ఉంటారు. ఎక్కడ అన్యాయం జరిగినా ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటారని మాజీ ఎమ్మెల్యే వైసిపి సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హెచ్చరించారు

## రాయలసీమ మిల్లులో కార్మికుల సమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి




ఆదోని, మే 22 (అనంత ప్రభ)

రాయలసీమ మిల్లులో నిర్వహించిన కార్మికుల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, యాజమాన్యం ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాయలసీమ మిల్లు కార్మికుల పీఎఫ్ బకాయిల సమస్య పరిష్కారానికి మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవడం అభినందనీయమని ఐఎఫ్‌టీయూ నాయకులు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పీఎఫ్ బకాయిల కోసం కార్మికులు నిరంతర పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. సుమారు రూ.85 లక్షల పీఎఫ్ బకాయిల అంశంలో కోర్టులో స్టే ఉన్నప్పటికీ వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారని కార్మిక సంఘాల నాయకులు వెల్లడించారు. ఇంకా రూ.80 లక్షల వరకు చెల్లించాల్సి ఉన్నప్పటికీ మిగిలిన సమస్యలు కూడా త్వరలో పరిష్కారం అవుతాయని సాయిప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కార్మికులు నిరంతర పోరాటం కొనసాగించగా, యాజమాన్యంతో జరిగిన చర్చల ఫలితంగానే ఈ సమస్యలో కదలిక వచ్చిందన్నారు. కార్మికుల పక్షాన నిలబడి సహాయం చేసిన మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డికి ఐఎఫ్‌టీయూ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు

## తులసివనంలో గంజాయి మొక్కలా జగన్‌ను ప్రజలు తిరస్కరించారు : ఉమ్మి సలీం



ఆదోని, మే 22 (అనంత ప్రభ)

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై ఆదోని టిడిపి రాష్ట్ర నాయకుడు ఉమ్మి సలీం తీవ్ర విమర్శలు చేశారు. "నేను మంచివాడిని, నీతివంతుడిని" అని చెప్పుకోవడం సులభమే కానీ మంచి పనులు చేసి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించడం ఎంతో కష్టమని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి మరణ సమయంలో ప్రజల భావోద్వేగాలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకున్న వ్యక్తి జగన్ కాదా అని ప్రశ్నించారు. ప్రజలు ఇప్పటికే జగన్‌కు తగిన తీర్పు ఇచ్చి కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని ఎద్దేవా చేశారు. అలాగే నారా చంద్రబాబు నాయుడు కుటుంబ విషయాలపై జగన్ అనవసర వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. టిడిపి ప్రభుత్వం "సూపర్ సిక్స్" హామీల అమలుతో పేద ప్రజలకు మేలు చేస్తోందని తెలిపారు. జగన్ పదేపదే ఉపయోగిస్తున్న "మావిగన్" అనే పదానికి అర్థం ఏమిటో ప్రజలకు స్పష్టంగా వివరించాలని ఉమ్మి సలీం డిమాండ్ చేశారు. ప్రజల తీర్పును గౌరవిస్తూ బాధ్యతాయుత రాజకీయాలు చేయాలని సూచించారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



ఆత్మకూరు, మే22 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం అపునూరు గ్రామంలో వెలిసినటువంటి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి అధిక జ్యేష్ఠమాస శుద్ధ షష్ఠి సంధర్భంగా దేవస్థానము నందు లోకకళ్యాణార్థము "శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవము" నిర్వహించడమైనది మరియు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి సర్ప సూక్త పాలాభిషేకం పంచామృత అభిషేకం, అలంకరణ,ఆకుపూజ , అర్చన మహానైవేద్యం , మహామంగళహారతి, పల్లకి సేవ నిర్వహించడమైనది. భక్తులు స్వామివారి అభిషేకము, మరియు కళ్యాణోత్సవము నందు పాల్గొనడమైనది.

## మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ కలిసిన కడదరకుంట చిన్న ఓబులపతి



కూడేరు, మే22 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని కడదరకుంట గ్రామానికి చెందిన చిన్న ఓబుళపతి బుధవారం 21-05-2026 తేదీన తాడేపల్లి క్యాంపు కార్యాలయం లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. వైయస్ జగన్ పై ఉన్న నమ్మకంతో, అభిమానం తో కలవడం జరిగింది. ఈ కలయికతో ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు.

## సర్వే నంబర్ 44 లో ఎర్రజండాల ను తొలగించిన రెవెన్యూ అధికారులు





కూడేరు, మే22 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని గొటుకూరు రెవెన్యూ గ్రామ సర్వే నంబర్ 44 -ఏ లో నిరుపేదల ఇంటి స్థలాల కోసం అఖిల భారత రైతు కూలి సంఘం మంగళవారం రోజున ఎర్రజెండాలు నాటిన విషయం తెలిసిందే. అయితే సర్వే నంబర్ 44-ఏ 38.48 ఎకరాల ప్రభుత్వ భూమిలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఎర్రజెండాలు పాతని విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు ఆ ప్రభుత్వ భూమి లోకి చేరుకుని ఎర్రజెండాలను తొలగించారు. దాంతో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం ఇల్లు లేని నిరుపేదల కోసం ఎర్రజెండాలను నటితే రెవెన్యూ అధికారులు ఎర్రజెండాలో తొలగించడం చాలా బాధాకరమని ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాల కేటాయించేంతవరకు పోరాటం చేస్తూనే ఉంటామని ఏఐకేఎంఎస్ నాయకులు తెలిపారు

## జనసేన అధ్యక్షులు కిరణ్ కుమార్ మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేసిన లాయర్ జయరామిరెడ్డి




అనంతపురం, మే 22 (అనంత ప్రభ)

అనంతపురం ఉమ్మడి జిల్లా, తాడిపత్రి నియోజకవర్గం, తాడిపత్రి మండల జనసేన అధ్యక్షులు కిరణ్ కుమార్ గారు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కిరణ్ కుమార్ గారి పార్తివదేహానికి నివాళులర్పించి వారి కిరణ్ కుమార్ గారి పార్థివ దేహాన్ని సందర్శించడం జరిగింది కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి మరియు జనసేన కార్యకర్తలు అభిమానులు పాలుగోన్నారు.

## బడి మానేసిన పిల్లలకు మళ్లీ బడిబాట



యాడికి, మే 22 (అనంత ప్రభ)

బడి మానేసిన చిన్నారులను తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. యాడికి మండల విద్యాధికారి కాశప్ప ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు బృందాలుగా ఏర్పడి 6 నుంచి 14 ఏళ్ల మధ్య వయసున్న డ్రాపౌట్ విద్యార్థుల వివరాలు సేకరిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, బూట్లు, మధ్యాహ్న భోజనం, ఇంగ్లీష్ మీడియం బోధన, డిజిటల్ తరగతులు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తల్లిదండ్రులకు వివరిస్తూ పిల్లలను తిరిగి బడిబాట పట్టిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఒక్క విద్యార్థి కూడా బడి బయట ఉండకూడదనే లక్ష్యంతో విద్యాశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. చందన ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పవన్ మాట్లాడుతూ తమ పరిధిలో గుర్తించిన 12 మంది డ్రాపౌట్ విద్యార్థుల్లో ఇప్పటికే 8 మందిని తిరిగి పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు

AP 4PG 23- 5- 2026 SATURDAYqxp_Layout 1 22-05-2026 09:19 PM Page 3









# నిమ్మరసం రోజూ తాగితే.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?



పసుపు పచ్చని రంగులో నిగనిగలాడే నిమ్మ ప్రకృతి మనకు ప్రసాదించిన ఓ అద్భుతమైన వరం. ఈ పుల్లటి, గుండ్రని పండులో ప్రోటీన్, కొవ్వు, విటమిన్ సి, కాల్షియం, ఫోలేట్, పొటాషియం వంటి పోషకాల పవర్‌హౌస్. పోషకాలతో నిండి ఉన్న నిమ్మ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి, గుండె జబ్బుల ముప్పును తగ్గిస్తాయి, మూత్రపిండాల్లో రాళ్లను నివారిస్తాయి. శరీర కణజాలం పెరుగుదల, అభివృద్ధి, మరమ్మత్తుకు విటమిన్ సీ కీలక పాత్ర పోషిస్తుంది. వేసవిలో నిమ్మరసం.. బెస్ట్ రిఫ్రెష్ డ్రింక్ అని చెప్పొచ్చు. నిమ్మరసం రోజూ తీసుకుంటే.. మన ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

గొంతు నొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది..

గొంతు నొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది..

నిమ్మరసంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది గొంతును శుభ్రపరుస్తుంది, మీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మీరు గొంతు నొప్పితో బాధపడుతుంటే.. ఒక గ్లాస్ గోరువెచ్చని నీళ్లలో అరస్పూన్ తేనె, స్పూన్ నిమ్మరసం కలిపి తాగితే మీకు త్వరగా ఉపశమనం లభిస్తుంది.

కిడ్నీలో రాళ్లను దూరంగా ఉంచుతుంది..

నిమ్మరసం మూత్రంలో సిట్రేట్ స్థాయిలను పెంచి.. మూత్రపిండాల్లో రాళ్లను నివారిస్తుంది. సిట్రేట్ కాల్షియంకు అతుక్కుంటుంది, ఇది మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా సహాయపడుతుంది.

జీర్ణక్రియకు మేలు చేస్తుంది..

నిమ్మరసం, నిమ్మ తొక్కలో పెక్టిన్ అనే కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది లివర్‌లో జీర్ణ ఎంజైమ్‌ల ఏర్పాటుకు ప్రోత్సహిస్తుంది. ఇది మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు ఉన్నవారు నిమ్మరసం తీసుకుంటే చాలా మంచిది. నిమ్మరసం మీ శరీరం నుంచి వ్యర్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. (%ఙఖ్త్రవ

%బ్లడ్ షుగర్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది..

నిమ్మరసంలో ఫైబర్ మెండుగా ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోజ్‌ని అదుపులో ఉంచుతుంది.. తద్వారా చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. నిమ్మరసం తీసుకుంటే డయాబెటిస్ వచ్చే ముప్పు తగ్గుతుంది. షుగర్ పేషెంట్స్ రోజూ నిమ్మరసం తాగితే.. రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి.

బరువు తగ్గుతారు..

నిమ్మకాయలో పెక్టిన్ ఉంటుంది. నిమ్మరసం మీకు కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. నిమ్మరసంలో ఫైబర్ మెండుగా ఉంటుంది.. దీనిలో ఉండే లో డెన్సిటీ ఫైబర్ శరీరంలో పేరుకున్న కొవ్వును కరిగించడానికి, బరువు తగ్గించడానికి సహాయపడుతుంది.

యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి..
ఇమ్యూనిటీ బూస్ట్ అవుతుంది..

నిమ్మకాయల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది మన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. విటమిన్ సి మన శరీరంలో తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది. ఇది ఇన్ఫెక్షన్లు, అంటువ్యాధుల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. విటమిన్ సి వాపును తగ్గిస్తుంది, కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించి.. గాయాలు వేగాంగా మానేలా తోడ్పడుతుంది. నిమ్మరసం యాంటీ ఆక్సిడెంట్ల అద్భుతమైన మూలం. ఇది ఫ్రీ రాడికల్స్ దెబ్బతినకుండా.. మీ కణాలను రక్షించి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది



# కొబ్బరి నూనెలో ఇది కలిపి రాస్తే చుండ్రు తగ్గి జుట్టు బాగా పెరుగుతుంది..

జుట్టు అందంగా, షైనీగా ఉంటే ఆ అందం అంత ఇంత కాదు. చూడ్డానికి అందమైన జుట్టు కావాలని అందరికీ ఉంటుంది. కానీ, అనేక కారణాలతో చాలా మంది జుట్టు సమస్యలతో బాధపడుతుంటారు. అందులో జుట్టు రాలడం, చిట్లిపోవడం, చుండ్రు సమస్యలు ఉంటాయి. అయితే, ఇందులో చుండ్రు సమస్య దూరమవ్వాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

కర్పూరం..
కర్పూరాన్ని చాలా మంది తమ ఇళ్ళలో వాడుతుంటారు. దీని వల్ల జుట్టుకి కూడా మేలు జరుగుతుంది. కర్పూరాన్ని కొబ్బరినూనెలో కలిపి రాయడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. అవేంటో చూద్దాం.

చుండ్రు..
కొబ్బరి నూనె, కర్పూరాన్ని కలిపి రాయడం వల్ల అది బలమైన యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు కలిగి ఉంటుంది. ఈ రెండింటికి కలయిక వల్ల స్కాల్ఫ్ ఫంగస్, బ్యాక్టీరియా, దురద, అలర్జీలు దూరమవుతాయి.

పేలు..
చాలా మంది పేల సమస్యతో తెగ ఇబ్బంది పడతారు. కర్పూర నూనె ఆ సమస్యకి కూడా చెక్ పెడుతుంది. కర్పూరంలోని యాంటీ పరాసిటిక్ లక్షణాలు ఉన్నాయి. ఇవి పేలను దూరం చేస్తాయి. దీని కోసం రెండు చెంచాల కొబ్బరి నూనె, ఓ చెంచా కర్పూరాన్ని కలిపి పేస్టులా చేసి తలకి పట్టించి రాత్రంతా అలానే ఉంచి క్లీన్ చేసుకోవాలి.

జుట్టు రాలడం దూరం..

చాలా వరకూ చుండ్రు ఎక్కువగా ఉండడం వల్లే జుట్టు రాలుతుంటుంది. అలాంటప్పుడు కొబ్బరినూనెలో కర్పూరాన్ని కలిపి రాయడం వల్ల జుట్టు సమస్యలు దూరమై జుట్టు బలంగా మారత్నుంది.

తెల్ల జుట్ట దూరం..
కర్పూరం, కొబ్బరినూనె జుట్టు పెరుగుదలలో వచ్చే సమస్యల్ని దూరం చేసి పొడవుగా, మందమైన జుట్టుని పొందేందుకు సాయపడుతుంది. ఈ నూనె రాయడం వల్ల జుట్టు తెల్లబడే సమస్యని కూడా దూరమవుతుంది.

జుట్టుకి మెరుపు..



కొంతమంది జుట్టుని చూస్తే నిర్జీవంగా మారి ఇబ్బందిగా కనిపిస్తుంది. ఇలాంటి సమస్య దూరమ-య్యేందుకు, జుట్టు మృదువుగా మారేందుకు కర్పూర నూనె బాగా హెల్ప్ అవుతుంది.

ఎలా వాడాలి..
మీకు ఎంత నూనె అవసరమో అది తీసుకుని అందులో ఒకటి లేదా రెండు కర్పూర బిళ్ళలను వేయాలి. మొత్తం కరిగాక దానిని జుట్టుకి అప్లై చేయాలి. దీని వల్ల తల చల్లగా అనిపిస్తుంది. స్కాల్ప్ సున్నితంగా మారతుంది. అలా రాశాక.. 4 గంటలు వీలైతే రాత్రంతా ఉంచండి. ఇలా వారానికి 2 నుంచి 3 సార్లు చేయండి. దీంతో బెస్ట్ బెనిఫిట్స్ మీ సొంతమవుతాయి.

# ఈ మూలికతో రక్తంలో యూరిక్ యాసిడ్స్ తగ్గుతాయట..

ఆయుర్వేదంలో ఎన్నో మూలికలు ఉన్నాయి. వీటిని అనేక సమస్యలకి పరిష్కారంగా పనిచేస్తాయి. వీటిలో ఎక్కువగా తులసి, తిప్పతీగ, అశ్వగంధ గురించే తెలుసు. కానీ, తెలుసుకోవాల్సిన మరో మూలిక కూడా ఉంది. అందులో ఒకటే నేల ఉసిరి.
ఆయుర్వేద నిపుణుల ప్రకారం..

నేల ఉసిరి లివర్, కిడ్నీ సమస్యలకి చక్కని పరిష్కారమని నోయిడా %ఙ%-260 సెక్టార్ 27లోని కపిల్ త్యాగి ఆయుర్వేద క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ కపిల్ త్యాగి చెబుతున్నారు. దీనిని తీసుకోవడం వల్ల మరిన్ని లాభాలు కూడా ఉన్నాయని, జీర్ణక్రియ, ఇమ్యూనిటీ బలంగా మారుతుందని చెబుతున్నారు.
నేల ఉసిరి అంటే..

ఈ నేల ఉసిరి ఇప్పుడు కాదు.. సుమారు 2 వేల సంవత్సారకు ముందే ఆయుర్వేదంలో వాడారని నిపుణులు చెబుతున్నారు. దీనిలోని బయోయాక్టివ్ సమ్మేళనాలు ఆరోగ్యాన్ని కాపాడతాయి. దీని మొక్క చూడ్డానికి సన్నని ఆకులతో కొమ్మలతో నిండి ఉంటుంది. ఇది సుమారు 2 అడుగుల వరకూ పెరుగుతుంది. కేవలం ఈ మొక్క ఆకుల్నే కాదు పువ్వులు, కాండాన్ని కూడా అనేక రకాలుగా ఉపయోగిస్తారు.
కిడ్నీ సమస్యలు దూరం..

ఈ ఆయుర్వేద మూలికని తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లోని రాళ్ళు తగ్గిపోతాయి. ఇందులోని ప్రత్యేక గుణాలు రాళ్ళని బ్రేక్ చేస్తాయి. అందుకే, దీనిని 'స్టోన్ బ్రేకర్' అంటారు. ఈ మూలికలోని ఆల్కలీన్ కిడ్నీలోని రాళ్ళని తగ్గిస్తుంది. మూత్ర విసర్జనని పెంచుతుంది. ఇతర మందుల కంటే దీనిని తీసుకోవడం వల్ల మందులా పని చేస్తుంది.
పిత్తాశయ రాళ్ళు కూడా..

దీనిని తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లోని రాళ్ళు మాత్రమే కాదు. పిత్తాశయ రాళ్ళు కూడా దూ-రమవుతాయి. ఇందులోని ఆల్కలీన్ గుణాలే దీనికి కారణం. దీనిని ఈ సమస్యలకి పరిష్కారంగా కొన్ని రోజులుగా వాడుతున్నారు.
%గూశ్రీంశీ =ఘు౦% : వీటిని తింటే గ్యాస్, మలబద్ధకం దూరమవుతాయి..
అల్సర్స్..
అల్సర్స్..

నేల ఉసిరి తీసుకోవడం వల్ల కడుపులోని అల్సర్స్ దూరమవుతాయి. కడుపులోని బ్యాక్టీరియాని దూరం చేసేందుకు ఇవి బాగా పనిచేస్తాయి. కడుపులోని సమస్యల్ని దూరం చేసేందుకు ఈ మూలిక బాగా పనిచేస్తుంది.

బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్..



యాంటీ ఆక్సిడెంట్స్ గుణాలు పుష్కలంగ ఉన్న నేల ఉసిరిని తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల డయాబెటిక్ పేషెంట్స్‌కి మంచిదని చెబుతున్నారు నిపుణులు. అయితే, దీనిని మీరు డాక్టర్ సలహాతోనే తీసుకోవాలని గుర్తుపెట్టుకోండి.
యూరిక్ యాసిడ్స్..

రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు గౌట్ సమస్య వస్తుంది. అలాంటి సమస్యని ఈ మూలిక దూరం చేస్తుంది. దీనిలో యాంటీ గౌట్ లక్షణాలు ఉంటాయి. వీటితో పాటు దీనిని రెగ్యులర్‌గా తీసుకుంటే ఆర్థరైటిస్ లక్షణాలు కూడా తగ్గుతాయి.
లివర్‌కి మంచిది..

లివర్ ఆరోగ్యాన్ని కాపాడడంలో నేల ఉసిరి ఆయుర్వేద టానిక్ అని చెప్పొచ్చు. దీనిని లివర్ ఆరోగ్యాన్ని కాపాడి, పిత్తాశయ పనితీరుని మెరుగుపరుస్తుంది.
ఇతర లాభాలు..

దీనిని తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థని మెరుగుపరిచి బలంగా తయారవుతుంది. ఇమ్యూనిటీ పెరుగుతుంది. స్కిన్ ప్రాబ్లమ్స్ దూరమై, కఫ, పిత్త దోషాలని బ్యాలెన్స్ చేస్తుంది.
ఎలా వాడాలి..


ఈ మూలికను పొడి, రసం, పేస్ట్ రూపంలో ఎలా అయినా తీసుకోవచ్చు. అయితే, డాక్టర్, ఆయుర్వేద నిపుణుల సలహాతోనే తీసుకోవాలి. వారు మిమ్మల్ని పరీక్షించి ఎంత తీసుకోవాలి.. ఎలా తీసుకోవాలో చెబుతారు. అప్పుడే మీ సమస్యలన్నీ దూరమవుతాయి.

AP 4PG 23- 5- 2026 SATURDAYqxp_Layout 1 22-05-2026 09:19 PM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యాడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-ువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉ ంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్ట్స్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉ ంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాంతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉ ంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి-ప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com